


# అవంతి తనయకు అరుదైన గౌరవం

**ఆరో వార్డు అభివృద్ధి పథగామి డాక్టరు ముత్తంశెట్టి ప్రియాంకకు ఘన సన్మానం -జీవీఎంసీ కౌన్సిల్ వీడ్కోలు సభలో ప్రశంసల జల్లు -నాన్నే నా స్ఫూర్తి.. సేవలో ఆయన బాటలోనే : ప్రియాంక**

మధురవాడ, మార్చి 17, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పాలకవర్గ ఐదేళ్ల పదవీ కాలం విజయవంతంగా ముగిసిన సందర్భంగా మంగళవారం కార్పొరేటర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. నగరాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులను పురస్కరించుకుని 8వ పేజీలో

# నవ్వులు, సరదా సంభాషణల మధ్య ముగిసిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

**రాజకీయాలకు అతీతంగా నర్సీపట్నం అభివృద్ధికి కృషి చేద్దాం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**


8లో

# అట్టహాసంగా గంటా దంపతుల పెళ్లి సందడి





విశాఖపట్నం, మార్చి 17 ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు - శారదల 40 వ పెళ్లి రోజు ఆనందోత్సాహాల మధ్య భోగాపురం సన్ రే రిసార్ట్స్‌లో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాలుగు దశాబ్దాల ప్రేమకు ప్రతీకగా వీరి 40వ పెళ్లి రోజును కుమారుడు రవితేజ, కోడలు శరణి.. కుమార్తె పూజిత, అల్లుడు ప్రశాంత్‌లు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా వివాహ క్రతువును దగ్గరుండి నడిపించారు. 40 ఏళ్ల క్రితం ఇదేరోజున గంటా శ్రీనివాసరావు, శారదలు ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం పసుపు దంచడంతో పెళ్లి సందడి మొదలు కాగా, బంధువులు, స్నేహితుల నడుమ.. ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ నేతృత్వంలో సంగీత్.. తర్వాత మెహందీ జరిగింది. మంగళవారం హిందూ 8వ పేజీలో

# విఎస్ఈజెడ్‌ను సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్




విశాఖపట్నం, మార్చి 17 ప్రభాతవార్త

బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ విఎస్ఈజెడ్‌ను సందర్శించారు. ఆయన వెంట అధికారులు, పరిశ్రమల నిపుణులతో కూడిన ప్రతినిధి బృందం ఉంది. ఈ పర్యటన సందర్భంగా, ఐఆర్ఎస్ఎంఈ, విఎస్ఈజెడ్ అభివృద్ధి కమిషనర్ 8వ పేజీలో

# అత్యంత వైభవంగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం

**నేడు కొత్త అమావాస్య పండగ -ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర**


8లో

# ఈస్ట్ షిరిడి సాయిబాబా 33వ ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం


8లో

# చెత్త తిప్పలు తీరుస్తాం.... పర్యాటక కాంతులు నింపుతాం!


8లో

**గాజువాక గార్బేజ్ స్టేషన్ సమస్యకు శాశ్వత విముక్తి -అత్యాధునిక హంగులతో 'అల్లూరి సీతారామరాజు' పార్కు ప్రారంభం -విశాఖ మెట్రోపై సర్వే జరుగుతోంది.. త్వరలోనే కార్యరూపం -రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

# నర్సీపట్నం నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులు


8లో

# 23 నక్కపల్లి కేంద్రంగా స్టీల్ ప్లాంట్‌కు భూమి పూజ..!

**చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు..**


8లో

గత ప్రభుత్వంలో నిరాదరణ..

# కూటమి పాలనలో రూ.35 కోట్లతో శరవేగంగా అభివృద్ధి

**26వ వార్డు కౌన్సిలర్ పద్మావతి**


8లో

# గీతం ఐటిబిఐ ఆధ్వర్యంలో ఫౌండర్స్ సమిట్ -2026

**70 కి పైగా స్టార్టప్ కంపెనీలు హాజరు**

8లో

కళ్లముందే నాన్న కనుమూసినా..

# కన్నీళ్లను దిగమింగుతూ పరీక్షకు..

# ఏపీ బార్ కౌన్సిలకు బండారు, బెల్లాన




8లో

# విశాఖకు సెమీ రింగ్ రోడ్డు!

**భోగాపురం, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం గుండా రాంబిల్లిని కలిపే రోడ్డు**


8లో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...


8లో

# కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం


8లో

# స్వర్ణాంధ్రప్రదేశ్2047 లక్ష్య సాధనకై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**నైపుణ్య యాప్ వినియోగం పై యువతకు అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేయాలి -కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశా నిర్దేశం : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**


8లో

# గ్యాస్ పోయి.. కట్టెలు వచ్చే..! 8లో

# ప్రభుత్వ భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఏసిపి దర్యాప్తు చేపట్టాలి

**పిజెఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు భారత్ సమాజ్ డెవలప్ పార్టీ ఫిర్యాదు**


8లో

## అనసూయ దేవికి ప్రశంసలు



గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త

చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయ (ఏయూ) విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 10 నుంచి 14 వరకు 142 విశ్వ విద్యాలయాల మధ్య జరిగిన ఈ పోటీల్లో ఏయూ జట్టుకు చెందిన పి. వేలంగిణి (రంగోలి - ద్వితీయ స్థానం), వికాస్ కుమార్ (వక్తృత్వం- నాలుగో స్థానం) పతకాలు సాధించారు. జట్టు మేనేజర్‌గా వ్యవహరించి ప్రత్యేక ప్రశంసా పత్రం అందుకున్న సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకురాలు వై. అనసూయ దేవిని మంగళవారం విద్యావేత్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ఆమెను అభినందించారు.

## పాల ఉత్పత్తులను విక్రయించేవారికి లైసెన్స్ తప్పనిసరి

ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త:



పాల వ్యాపారంతో పాటు, పాలుతో తయారు చేసే పదార్థాలు విక్రయించేవారు ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డి.శంకర రావు స్పష్టం చేశారు. రాజమండ్రిలో జరిగిన పాల కల్తీ వ్యవహారంలో పలువురు ప్రాణాలు కోల్పోగా ప్రభుత్వం అప్రమత్తమయింది. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారులు ఆనందపురం జంక్షన్ లో పాలు ప్రాసెస్ చేసి తయారు చేసిన ఆహార పదార్ధాలు అమ్ముతున్న షాపులకి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు వారి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పాలను కల్తీ చేసినా, కల్తీ పాలతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్ర శేఖర్, పశు వైద్యాధికారి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌కే మానవత్వపు చక్రాలు

**వృద్ధులు, దివ్యాంగుల కోసం మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో వీల్‌చైర్ ఏర్పాటు - సీఐ దివాకర్ యాదవ్ సేవాభావానికి స్థానికుల ప్రశంసలు - ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందిస్తామని భరోసా**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రజా సేవకు పోలీస్‌స్టేషన్ కేవలం ఫిర్యాదుల కేంద్రం మాత్రమే కాదని, మానవత్వానికి నిలయమని మహారాణిపేట పోలీస్ స్టేషన్ మరోసారి నిరూపించింది. వృద్ధులు, దివ్యాంగులు స్టేషన్‌కు వచ్చినప్పుడు నడవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ మానవతా దృక్పథంతో వెంటనే వీల్‌చైర్‌ను ఏర్పాటు చేయించారు.మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో ఈ సదుపాయం ఏర్పాటు చేయడం వెనుక సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు కీలకంగా నిలిచాయి. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు సీఐ దివాకర్ యాదవ్ ముందడుగు వేసి, స్టేషన్‌కు వచ్చే అశక్తులకు తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి గౌరవంతో, సౌకర్యంతో సేవలు అందించాలనే తపనతో పనిచేస్తున్న సీఐ దివాకర్ యాదవ్ సేవలను స్థానికులు కొనియాడుతున్నారు . చిన్నదైనా అవసరమైన ఈ సౌకర్యం ద్వారా పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతోందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా సీఐ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు చేరువయ్యేలా మరిన్ని పౌరసేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. సేవామూర్తిగా నిలుస్తున్న ఆయన చొరవ మహారాణిపేట పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.

## ఎంజీఎం సెవెన్ హిల్స్‌లో విజయవంతంగా లివర్ మార్పిడి శస్త్ర చికిత్స

ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త



నగరంలో ఉన్న ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో విజయనగరం జిల్లా మెరకముడిదం మండలం బుదరాయవలసకు చెందిన తొమ్మిదేళ్ల బాలికకు లివర్ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా జాండిస్ సమస్య, ఎదుగుదల సరిగా లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న బాలికకు వైజాగ్, హైదరాబాద్‌లోని అనేక ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ సరైన చికిత్స లభించలేదు. చివరకు ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో డా. ఎన్. ఉషా రామకృష్ణ ను సంప్రదించగా, పరీక్షల అనంతరం ఆ బాలికకు "అబెర్నాథీ సిండ్రోమ్" అనే అత్యంత అరుదైన లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యాధిలో కాలేయం పూర్తిగా పనిచేయడం ఆగిపోతుందని దీనికి ఏకైక పరిష్కారం లివర్ ట్రాన్స్‌ప్లాంట్ మాత్రమేనని తల్లిదండ్రులకు తెలియజేయగా.. తల్లి రమణ ధైర్యంగా ముందుకు వచ్చి లివర్ దానం చేయడానికి అంగీకరించింది. దీంతో అన్ని అవసరమైన పరీక్షలు పూర్తి చేసిన తరువాత, ఎంజీఎం ట్రాన్స్‌ప్లాంట్ బృందం అధిపతి డా. త్యాగరాజన్ నేతృత్వంలో డా. ఉషా రామకృష్ణ ఎన్, డా. శ్రీకాంత్ తుమ్మల, వైద్య బృందం కలిసి క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో తల్లి కాలేయంలోని ఎడమ భాగాన్ని బాలికకు ప్రతిస్థాపించారు. శస్త్రచికిత్స అనంతరం బాలికకు కొన్ని రోజుల పాటు ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అవసరమైంది. వైద్యుల కృషి, సరైన చికిత్సతో ఆ బాలికకు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడి, 11 రోజుల తరువాత పూర్తిగా కోలుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యింది. ఆరోగ్యకరమైన దాత నుండి తీసుకున్న కాలేయాన్ని శస్త్రచికిత్స ద్వారా రోగికి ప్రతిస్థాపించడం ద్వారా కొత్త జీవితం అందించవచ్చునని వైద్యులు తెలిపారు. ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది సమన్వయంతో ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. బాలిక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఎంజీఎం హాస్పిటల్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్‌తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ సాధ్యం : డా.అనిత త్రిపాఠి



ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త

సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని, ఈ వ్యాక్సిన్‌ను 9-14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు రెండు డోసులు, 15-45 సంవత్సరాల వయస్సు గల మహిళలకు మూడు డోసులుగా తీసుకోవాలని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డా. అనిత త్రిపాఠి అన్నారు. మహిళల ఆరోగ్యాన్ని రక్షించేందుకు హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రారంభమైందని,ఈ కార్యక్రమాన్ని భారత ప్రధాన మంత్రి , కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రారంభించారన్నారు. 14 సంవత్సరాల బాలికలకు క్వాడ్రివాలెంట్ హెచ్ పి వి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించడం ఈ కార్యక్రమం లక్ష్య మని, దేశవ్యాప్తంగా 90 రోజుల్లో 1.15 కోట్ల వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల ద్వారా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ కార్యక్రమం ప్రారంభమై 1645 కేంద్రాల్లో సుమారు 3.45 లక్షల వ్యాక్సిన్లు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) లైంగిక సంబంధాల ద్వారా వ్యాపించే వైరస్. ప్రజనన వయస్సులో ఉన్న వారిలో 80 శాతం కంటే ఎక్కువ మందికి జీవితంలో ఏదో ఒక సమయంలో ఈ వైరస్ సోకే అవకాశం ఉంటుందని చాలా సందర్భాల్లో ఇది స్వయంగా తగ్గిపోతుందని కానీ కొన్ని రకాల వైరస్‌లు కణాలను ప్రీ-క్యాన్సర్ దశకు మార్చి తరువాత సర్వైకల్ క్యాన్సర్‌కు దారి తీస్తుందని తెలిపారు. మహిళల్లో కనిపించే సర్వైకల్ క్యాన్సర్ కేసుల్లో 95--99 శాతం వరకు హెచ్ పి వి వైరస్ కారణంగానే జరుగుతాయని భారత్‌లో ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ ఈ వ్యాధితో మరణిస్తున్నారని, ప్రతి సంవత్సరం సుమారు 1.28 లక్షల కొత్త కేసులు నమోదవుతూ, 80 వేల వరకు మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు.

## పైడిమాంబ అమ్మవారి జాతరలో భక్తులకు ప్రసాదం వితరణ

ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త



14 గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. పులిహోర, మజ్జిగ , సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు, యువజన విభాగం అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్, సోషల్ మీడియా అధ్యక్షులు చాత్రాది రవీంద్ర చౌదరి, మున్సిపల్ విభాగం అధ్యక్షులు చింతా శ్రీను, కంటుబోతు మురళి తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆచూకీ దొరికింది.. విశాఖలోనే యువతి

**తెలంగాణ మిస్సింగ్ కేసుకు విశాఖలో క్లైమాక్స్ -టూటౌన్ పోలీసుల ట్రేసింగ్‌తో కుటుంబానికి ఊరట -ప్రేమ వివాహం కోసం ఇంటి విడిచి.. పోలీసుల ముందుకొచ్చిన నిజం**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో అదృశ్యమైన ఓ యువతి ఆచూకీని విశాఖపట్నం నగర పోలీ సులు చాకచక్యంగా కనుగొని మరోసారి తమ సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. తెలంగాణకు చెందిన యువతి కేసును వేగంగా చేధించిన టూటౌన్ పోలీసుల పనితీరును అక్కడి పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే, నిర్మల్ జిల్లా ఖానాపూర్ అంబేద్కర్ కాలనీలో నివాసముంటున్న చిట్యాల శ్రావణి (26) ఫిబ్రవరి 14న షాపింగ్‌కు వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరి తిరిగి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ సమాచారం లభించకపోవడంతో ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన తెలంగాణ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, యువతి విశాఖలో ఉన్నట్టు అనుమానించి మూడు రోజుల క్రితం నగరానికి చేరుకున్నారు. అయితే ఆమె ఏ ప్రాంతంలో ఉందన్న స్పష్టత లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రంనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దాబాగార్డెన్స్ ప్రాంతంలో ఉన్నట్టు గుర్తించారు. మంగళవారం సీఐ సూచనల మేరకు తెలంగాణ పోలీసులు, టూటౌన్ కానిస్టేబుల్ నారాయణరావు రెండు బృందాలుగా ఏర్పడి యువతి ఆచూకీ కనుగొన్నారు. తరువాత సీఐ ఎర్రం నాయుడు కౌన్సిలింగ్ నిర్వహించగా, శ్రావణి ఓ యువకుడిని ప్రేమవివాహం చేసుకుని విశాఖలో స్థిరపడేందుకు వచ్చినట్టు వెల్లడించింది. ఈ సందర్భంగా పిల్లల వివాహాల విషయంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలకు, ఇష్టాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని సీఐ సూచించారు. ఈ ఘటనలో విశేషంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని శంఖబ్రత బాగ్చి, డీసీపీ విజయ్ మణికంఠ, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె. లక్ష్మణమూర్తి అభినందించారు. యువతి తల్లిదండ్రులు కూడా సీఐ, కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి రాత్రి నుంచి వడ్లపూడి - తుంగ్లాం గేటు మూసివేత

**-రైల్వే లైన్ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపు**

గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త

వడ్లపూడి - తుంగ్లాం మధ్య ఉన్న ఎస్‌పీ-5 లెవెల్ క్రాసింగ్ గేటును బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు మూసివేయనున్నట్లు గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. వడ్లపూడి నుంచి స్టీల్‌ప్లాంట్ గేట్ జంక్షన్ క్యాబిన్ వరకు చేపడుతున్న 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణ పనుల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైల్వే ప్రాజెక్టులో భాగంగా భూమి చదును పనులు జరుగుతున్నాయని,ఆటోనగర్ మీదుగా గాజువాక నుంచి వడ్లపూడికి, అలాగే వడ్లపూడి నుంచి గాజువాక వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. రైల్వే అభివృద్ధి పనుల దృష్ట్యా వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## నమాజ్‌కు వెళ్లగా....భారీ చోరీ!

**-క్రాంతినగర్‌లో 10 తులాల బంగారం, నగదు అపహరణ**

గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త



నమాజ్‌కు వెళ్లిన సమయంలో దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు. మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని 63వ వార్డు క్రాంతినగర్‌లో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు ముంతాజ్ తెలిపిన వివరాల ప్రకారం.... తెల్లవారుజామున ఒంటి గంటన్నర సమయంలో ఆమె సమీపంలోని మసీదుకు నమాజ్ నిమిత్తం వెళ్లారు. తిరిగి రెండున్నర గంటలకు వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా పగలగొట్టి ఉండటంతో ఆమె హతాశురాలయ్యారు. బీరువాలో ఉన్న 10 తులాల బంగారు ఆభరణాలు, రూ. 25 వేల నగదుతో పాటు వెండి వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు బాధితురాలు వాపోయారు. వెంటనే బాధితురాలు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం సి ఐ గొలగాని అప్పారావు తెలిపారు.

## పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ ప్రియాంక



విశాఖపట్నం, మార్చి 17,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మధురవాడ, పోతిన మల్లయ్యపాలెం ప్రాంతాములో కొలువైన గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారిని ఆరో వార్డు కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక అలాగే తల్లిన జ్ఞానేశ్వరి అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధురవాడ దగ్గర పోతిన మల్లయ్యపాలెంలో గ్రామ దేవతగా వెలసిన పైడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా వార్డు కార్పొరేట్ ప్రియాంక అమ్మవారి ఆశీస్సులు, కరుణాకటాక్షాలు కలగాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు సంజీవరావు కనకరాజు, మూర్తి బాబు వరలక్ష్మి స్థానిక నాయకులు అందరూ ప్రియాంకకి స్వాగతం పలికారు.

## 13వ వార్డు ఆరిలోవలో జోరుగా అభివృద్ధి పనులు

ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు పరిధిలోని శివాజీ నగర్-2 ప్రాంతంలో జరుగుతున్న ప్రధాన గేడ్డ పనులను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చొరవ, సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. శివాజీ నగర్, శ్రీకాంత్ నగర్ ప్రాంతాల్లో ప్రధాన గేడ్డ పనులు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, దారపాలెం, శ్రీకాంత్ నగర్ ప్రాంతాల్లో సిసి రోడ్లు, తారు రోడ్లు, కాలువల నిర్మాణ పనులు టెండర్ దశలో ఉన్నాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. స్కిల్ డెవలప్మెంట్ జంక్షన్ నుండి ఆరిలోవ కాలనీ చివరి బస్టాప్ వరకు డివైడర్ మధ్యలో 27 సెంటర్ ఫోల్ వీధిలైట్లు ఏర్పాటు చేసే పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని,వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి, విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకి, జీవీఎంసీ కమిషనర్ కేతన్గర్గ్ కి, సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్స్ ఎ.ఈ భరత్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతల్లోవలో పోలీసుల కార్డెన్ సెర్చ్ -ఆరు ద్విచక్ర వాహనాల సీజ్



గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్లోవ ప్రాంతంలో మంగళవారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఆ ప్రాంతంలోని పలు అనుమానాస్పద ఇళ్లలో సోదాలు నిర్వహించి వివరాలు సేకరించారు. అనంతరం వాహన తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. కాలనీల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

## ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసిన ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు

పద్మనాభం, మార్చి 17,ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్యలపై ఎంపీపీ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబుతో పాటు సర్పంచ్ లు అధికారులను నిలదీసారు. మండల పరిషత్ సమాచేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం అధికారులు మండల సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ వైద్య అధకారుల లెక్కల ప్రకారం మండలంలో 59 మందికి బాల్య వివాహాలు జరగడం సిగ్గుచేటని, వీటిని నివారించడంలో ఐసిడిఎస్ అధికారులు విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు.జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ రెడ్డిపల్లి నుండి పలు గ్రామాలకు కరెంటు సమయ్యను తీర్చలేక పోయారని, దీంతో ప్రజలు,రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులను నిదీసారు.రెడ్డిపల్లి గ్రామ రోడ్డు, డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించలేదని ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ చిన్నారావు మాట్లాడుతూ గతంలో కాలనీ లబ్దిదారులకు మంజూరు పత్రాలు ఇచ్చి స్థలాలు ఇవ్వలేదని హౌసింగ్ అధికారులను నిలదీసారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ నగేష్ పాల్గొన్నారు.

## పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ ప్రియాంక



గ్రేటర్ విశాఖపట్నం మధురవాడ, పోతిన మల్లయ్యపాలెం ప్రాంతాములో కొలువైన గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారిని ఆరో వార్డు కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక అలాగే తల్లిన జ్ఞానేశ్వరి అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధురవాడ దగ్గర పోతిన మల్లయ్యపాలెంలో గ్రామ దేవతగా వెలసిన పైడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా వార్డు కార్పొరేట్ ప్రియాంక అమ్మవారి ఆశీస్సులు, కరుణాకటాక్షాలు కలగాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు సంజీవరావు కనకరాజు, మూర్తి బాబు వరలక్ష్మి స్థానిక నాయకులు అందరూ ప్రియాంకకి స్వాగతం పలికారు.

## రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-శంకుస్థాపన చేసిన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి**

గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త:



గాజువాక నియోజకవర్గ పరిధిలో సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన లు జరిగాయి. జీవీఎంసీ 75వ వార్డు దల్లివీధిలో మినీ కళ్యాణ మండప నిర్మాణానికి విశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పులి లక్ష్మీబాయితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం యారాడ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, దిబ్బపాలెం గ్రామంలో కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్, ప్లాట్‌ఫాం నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత కాలవ్యవధిలో ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, యారాడ, దిబ్బపాలెం గ్రామ పెద్దలు, మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కాకి గోవిందరెడ్డి శ్రీకారం

**-రూ. 2.90 కోట్లతో నిర్మించిన భవనాలు, రహదారుల ప్రారంభం**



గాజువాక,మార్చి 17,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు పరిధిలో రూ. 2.90 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రారంభించారు. తుంగ్లాంలో రూ. 1.50 కోట్లతో పునఃనిర్మించిన తారకరామా రావు కళ్యాణ మండపం, రూ. 20 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, సీసీ కాలువలను ఆయన ప్రారంభించారు. అలాగే నాతయ్యపాలెంలో రూ. 1.20 కోట్లతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కొల్లి అప్పలరెడ్డి, నామన సింహాచలం, సలాది అచ్చిబాబు, విరోతి వరహాలు, సంద్రాన వరహాలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి హైవే అండర్ పాత్ పనులు పూర్తి

**గంటా చొరవతో సమస్య పరిష్కారం**

ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని వెల్లంకి జాతీయ రహదారి వద్ద చేపట్టిన అండర్ పాత్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో కొన్నేళ్లుగా ఉన్న సమస్య పరిస్కారం కావడంతో గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహ దారిని విస్తరించడం వలన వెల్లంకి గ్రామం రెండు భాగాలగా విడిపోయింది. దీంతో జాతీయ రహదారికి ఒక వైపు గ్రామం, ఆవల వైపు స్మశానం, పొలాలు ఉండిపోయాయి. రోడ్డుకు ఇరు వైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు చుట్టూ సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించి పొలాలకు, స్మశానానికి చేరుకోవలసి వస్తోంది. దీంతో పలువురు పొలాలకు చేరుకోవడానికి జాతీయ రహదారిపై నుంచి ప్రయాణించి వాహన ప్రమాదాలకు గురయ్యారు. ఈ మేరకు గ్రామస్తులు విన్నపం మేరకు అధికారులు అక్కడ అండర్ పాత్ పనులు చేపట్టి అర్ధంతరంగా నిలిపివేశారు. దీంతో సమస్య మరలా మొదటికి రావడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్లారు. అయన ఆదేశాలతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. దీంతో గ్రామస్తులు ఎప్పటిలాగే తమ పొలాలకు చేరుకోవడానికి అవకాశం ఏర్పడింది. అండర్ పాస్ పనులు పూర్తి చేసి వినియోగలోకి తెచ్చినందుకు స్థానిక టీడీపీ నాయకులు కాకర వెంకట రమణ, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, తాటిచెట్టి శ్రీను, తాటిశెట్టి చిన్నారావు, కాకర సురేష్‌కుమార్ గ్రామస్తులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహన యజమానులు పన్ను బకాయిలు చెల్లించాలి :డీటీసీ



మాధవధార, మార్చి 17, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ పరిధిలోని సరుకు రవాణా వాహనాలు, మాక్సీ క్యాబ్,సీసీ బస్సులు,టూరిస్ట్ బస్సులు,ట్రాక్టర్ ట్రైలర్ మొదలగు వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధిం చిన త్రైమాసిక పన్నులు,మోటార్ వాహన పన్ను బకాయిలు,అపరాధ రుసుములను వెంటనే చెల్లించాలని ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.వాహన యజమానులు అధికారిక వెబ్‌సైట్ వాహన్ .పరివాహన్.జిఓవి.ఇన్ ద్వారా సులభంగా పన్నులు మరియు చలానాలను చెల్లించవచ్చన్నారు. ఫైనాన్షియర్, బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకుని కొనుగోలు చేసిన వాహనాలయితే, అవి ఫైనాన్షియర్ అధీనంలో ఉన్నా కూడా మోటార్ వాహన పన్నులు సకాలంలో చెల్లించవలసిన బాధ్యత వాహన యజమానిదేనన్నారు.పన్నులు చెల్లించకుండా తిరిగే వాహనాలపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనం నడిపే వ్యక్తితో పాటు పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ ధరించాలన్నారు.మోటార్ వాహనాల అధికారులు తనిఖీలు చేస్తున్నారని, తక్షణమే బకాయిలు చెల్లించాలని సూచించారు.పన్నుల చెల్లింపుకు సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు.

## సర్పంచ్‌లను ఘనంగా సత్కరించిన ఎంపీపీ రాంబాబు

పద్మనాభం, మార్చి 17, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల సర్పంచ్ లను మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కె.రాంబాబు ఘనంగా సత్కరించారు. వచ్చేనెల రెండవ తేదీన పదవీ విరమణ చేయనున్న సర్పంచ్ లకు ఇదే చివరి సర్వసభ్య సమావేశం కావడంతో వారి సేవలను గుర్తించి ఇరవై గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామాల అభివృద్ధికి సహాయం అందించిన ఎంపీపీ,జెడ్పీటీసీలను సర్పంచులు ఘనంగా సన్మానించారు.

## గ్యాస్ పోయి.. కట్టెలు వచ్చే..!

**గ్యాస్ కొరతతో హోటల్ యజమానులకు ఇక్కట్లు..కులీల ఉపాధికి గండి**



ఆనందపురం, మార్చి17, ప్రభాతవార్త:

ఎక్కడో విదేశాలలో జరుగు తున్న యుద్ధం ప్రభావం వలన దిగుమతులు నిలిచి పోవడంతో చమురు ఉత్పత్తులకు కొరత ఏర్పడి ఆహార తయారీ కేంద్రాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా చిన్న చిన్న టిఫిన్ సెంటర్లు, రోడ్డు పక్కన ఉన్న టీ కొట్లు, హోటళ్ళు మూతబడే స్థితికి చేరుకున్నాయి. గత వారం రోజులు నుంచి పరిస్థితి మరింత దిగజారింది. గ్యాస్ లభ్యం కాక పోవడంతో చిరు వ్యాపారులు తమ దుకాణాలను పూర్తిగా మూసివేశారు. కొంతమంది వ్యాపారులు వ్యాపారాన్ని వదులుకోలేక అదే వారికి జీవనదారం కావడంతో కట్టెలుపొయ్యిలు ఏర్పాటు చేసుకొని ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. ఇటీవల వరకూ ప్రజలు హోటల్ కు వెళ్లి తమకు నచ్చిన ఆహారాన్ని తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. హోటల్లో ఏది పెడితే అదే తినవలసిన పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా హోటల్లో పని చేసే సిబ్బందిని యాజమాన్యం తగ్గించేయడంతో వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డారు. చాలా చోట్ల ఉదయం పూట అల్పాహారం కూడా దొరకడం లేదు. దీంతో గ్యాస్ సమస్య ఎప్పుడు తీరుతుందో, తమ వ్యాపారాలు ఎప్పుడు గాడిన పడతాయోనని వ్యాపారులు, తమకు ఉపాధి ఎప్పుడు మెరుగవుతుందోనని రోజు వారి కూలీలు ఎదురు చూస్తున్నారు.

ong-10_ong-10.qxd 3/18/2026 12:10 AM Page 1






## ఘనంగా నూకాంబిక అమ్మవారికి సారె సమర్పణ

**అనకాపల్లి మార్చి 17 :(ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో విశాఖపట్నం సంపత్ వినాయక దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ నూకాంబిక అమ్మవారికి మహిళలు పసుపు కుంకాలు, వివిధ రకాల పిండి వంటలు తయారుచేసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారి సారె సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు టి ఆర్ చోళన్, ఆలీ సహాయ కమిషనర్ డివివి ప్రసాదరావు వీరిని దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## నూకాంబికని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**అనకాపల్లి మార్చి 17 :(ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో మంగళవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్ ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కొత్త అమావాస్య పండగ ఏర్పాట్లను ఆలయమంతా పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. క్యూలైన్లు, పందిళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రావణి, సీఐలు ప్రవీణ్‌కుమార్, వెంకటనారాయణ ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## అగనంపూడి ఏరియా ఆసుపత్రి సందర్శించిన కాయకల్ప టీం

**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి ఏరియా ఆస్పత్రులను సందర్శించిన కాయకల్ప టీం. డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ రవి నందర్ కుమార్ రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు, ఆసుపత్రి ఎప్పటికప్పుడు శానిటేషన్, జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. హాస్పటల్లో అందుతున్న అన్ని సేవలు పై సంతృప్తి చెందారు. వారి వెంట హాస్పటల్ సూపర్డెంట్ గోపికృష్ణ, హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ హే మలక్ష్మి, ఏవో రవి రాజు, సానిటేషన్ సూపర్వైజర్ మోలాలి, డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ అధికారులకు గుర్తువచ్చిన పెంజరువు..

**- పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు**

**ఎలమంచిలి, మార్చి 17, ప్రభాతవార్త**





మున్సిపాలిటీ అధికారులకు మున్సిపాలిటీలోని కొన్ని ప్రాంతాలు అప్పుడప్పుడు గుర్తుకు వస్తాయి దీనికి నిదర్శనమే పింజరువు కాలువ పనులను మంగళవారం పెద్ద ఎత్తున పెరుగుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు సానిటరీ ఇన్స్పెక్టర్ పళ్ళ శ్రీనివాసరావు దగ్గర ఉండి మరీ పర్యవేక్షించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2026 మెరుగైన ఫలితాలు లక్ష్యంగా మున్సిపాలిటీలోని శానిటేషన్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంజేరువు ఘాటు వద్ద పేరుకుపోయిన చెత్త గడ్డిని కూడా తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు , శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చర్ల ఎస్సీ కాలనీలో బోరువెల్ ఏర్పాటు

**కసింకోట, మార్చి 17, ప్రభాతవార్త;**



మండలంలోని అచ్చర్ల గ్రామంలో గల ఎస్సీ కాలనీలో మంగళవారం బోరువెల్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ సహాయంతో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి బోరును ఏర్పాటు చేసినట్లు కూటమి నాయకులు నయనం శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు తెలిపారు.

## నేడు నక్కపల్లి నూకాలమ్మ జాతర.. ఘనంగా ఏర్పాట్లు.!

**(అడ్డు రోడ్డు ,ప్రభాతవార్త)**





కొత్త అమావాస్య సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చరిత్ర కలిగిన నక్కపల్లి నూకాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. బుధవారం తెల్లవారుజామున అమ్మవారిని దర్శించుకునే విధంగా అమ్మవారిని సిద్ధం చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా కమిటీ గ్రామ పెద్దలు కలిసి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

### రాజకీయాలకు అతీతంగా

# నర్సీపట్నం అభివృద్ధికి కృషి చేద్దాం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం,మార్చి 17,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆఖరి రోజు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో, నవ్వుల నడుమ ముగిసింది. రాజకీయాలకు అతీతంగా సభ్యులందరూ సరదాగా ముచ్చటించుకుంటూ ఈ సమావేశంలో పాల్గన్నారు. నర్సీపట్నం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ఎంతటి వారైనా ఓడిపోక తప్పదని ఎన్టీఆర్ లాంటి మహోన్నత వ్యక్తి ఉదాహరణను గుర్తుచేశారు. గెలిచినప్పుడు గర్వం ప్రదర్శించకూడదని, చేసిన అభివృద్ధిపై ఎప్పుడూ అసంతృప్తి ఉంటేనే ప్రజలకు మరింత సేవ చేయగలమని ఆయన హితవు పలికారు. తాను రిటైర్ అయ్యేలోపు ప్రస్తుతం ఉన్న మూడేళ్ల పదవీ కాలాన్ని నర్సీపట్నం అభివృద్ధి కోసమే వెచ్చిస్తానని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడుదామని, అభివఅద్ధి విషయంలో మాత్రం అందరూ సహకరించాలని కోరారు.స్పీకర్ హోదాలో తాను ఏఒక్క పార్టీకి పరిమితం కాదని, అభివృద్ధి విషయంలో కౌన్సిలర్ల పట్ల ఎలాంటి వివక్ష చూపబోనని అయ్యన్న పాత్రుడు ఉద్ఘాటించారు. మున్సిపాలిటీలో ఏ వార్డు తనను గెలిపించింది, ఏ వార్డు ఓడించింది అనే భేదభావం లేకుండా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా సర్వే చేయించి ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ నిధుల నుంచి రూ.21 కోట్లు నర్సీపట్నానికి తీసుకొచ్చానని, వచ్చే నెలలో మరో పది కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. అలాగే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సహకారంతో విశాఖలోని పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధుల్లో 20 శాతం నర్సీపట్నం అభివృద్ధికి మళ్లించేలా చర్యలు తీసుకున్నానని వివరించారు. కౌన్సిలర్లు ఏ పార్టీ వారైనా పనుల కోసం తన వద్దకు వస్తే సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల కంటే మిన్నగా ఏపీలో రూ.4 వేల పింఛను ఇస్తున్నామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఇదే క్రమంలో నర్సీపట్నాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. పెద్ద చెరువు వద్ద 108 అడుగుల భారీ శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా రోజూ వేలాది మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అలాగే బలిఘట్టం కొండపై ఉన్న పురాతన బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం చోళ రాజుల కాలం నాటి ఆలయ జీర్ణోద్ధారణకు ఆర్కియాలజీ శాఖ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. నూకాలమ్మ పండుగ తన కుటుంబానికి మాత్రమే పరిమితం కాదని, ఊరందరిదని పేర్కొంటూ కౌన్సిలర్లందరినీ పండుగలో పాల్గొనాలని ఆహ్వానించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులంతా గ్రూపు ఫొటో దిగారు.

## మహిళ ఆరోగ్యమే కుటుంబ అభివృద్ధి

**మాకవరపాలెం మార్చి 17 ప్రభాతవార్త**




కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబ అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి సీతా రామలక్ష్మీ అన్నారు. ఈమేరకు మంగళ వారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కిషోర్ బాలికలు అభివృద్ధి అనే అంశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఐసిడిఎస్ సిడిపిఓ రమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళా ప్రజాప్రతినిధులు మహిళా అధికారులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కుటుంబంలో మహిళ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆకుటుంబం అన్ని రంగాలలో రాణించేందుకు అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎంపీడీవో చాయి సుధా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోహిత సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చట్టాలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పురుషులతో సమానంగా రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నరేష్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా స్త్రీలు చిన్నతనం నుంచే విద్యారంగంలో రాణిస్తూ ఉన్నత చదువులు చదవాలన్నారు. ఉన్నత చదువు చదివిన ప్రతి స్త్రీ ఉన్నతంగా ఆలోచిస్తూ ఉన్నత మార్గాలను అన్వేషిస్తూ కుటుంబ వ్యవస్థను బలంగా రూపొందించగల దన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ రమణి మాట్లాడుతూ బాల్యవివాహాల అరికట్టేందుకు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులకు బాధ్యత ఉందన్నారు.18సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయటం వలన తల్లి బలహీనపడి పిల్లలు పౌష్టికాహారం లోపంతో జన్మించే అవకాశం ఉందన్నారు. మేన ఎరకాల పేరుతో చిన్న వయసులోనే వివాహాలు జరిపించి మహిళల అభివృద్ధికి ఆటంకం కలిగించడం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో సహాయకులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ముగ్గురు వృద్ధ మహిళలకు ఈసందర్భంగా ఘనంగా శాలువతో సత్కరించి దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 మూర్తి, వెలుగు ఏపిఎం మంగ, సీనియర్ కార్యకర్త ధనమ్మ, మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు హాజరయ్యారు.

## దివ్యాంగుడు మూడు చక్రాల రిక్షా సైకిల్‌పై తిరుమల తిరుపతి యాత్ర

**(ఎస్ రాయవరం మార్చి 17 ప్రభాతవార్త)**



దివ్యాంగుడు నెయ్యల ప్రసాద్ ను మంగళవారం ఎస్ రాయవరం మండలం అడ్డు రోడ్డు లో పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షులు ఆషా గోరింట్ల తెలుగు దేశం పార్టీ కండువా కప్పి సన్మానించారు. తెలుగుదేశం పార్టీ 20 24 సంవత్సరం ఎలక్షన్లో అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఇచ్ఛాపురం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర దివ్య సన్నిధి వరకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బోరుగలం గ్రామానికి చెందిన దివ్యాంగుడు నెయ్యల ప్రసాద్ గట్టి నమ్మకంతో,భక్తితో ఈ దివ్యాంగుడు మంచి సంకల్పం తో ఇచ్ఛాపురం నుండి తిరుమల తిరుపతి 2025 నవంబర్‌లో ఈ సైకిల్ యాత్రను శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మొక్కు తీర్చుకొనేందుకు స్వామి మీద అపారమైన నమ్మకంతో ధైర్యం గా తన మూడు చక్రాల (సైకిల్ యాత్రను) దివ్యాంగుడైన కాళ్ళతో సైకిల్ తొక్కుకుంటూ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర మంగళవారం ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు గ్రామం చేరుకున్నారు.ఈ సందర్భంగా తనకు తెలుగు దేశం పార్టీ (కూటమి) నాయకులు అందరం అండగా ఉన్నామని చెబుతూ పాయకరావు పేట నియోజకవర్గం శాసన సభ్యురాలు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆశీస్సులతో దివ్యాంగుడు నెయ్యల ప్రసాద్ కు ఆశా కాకినాడ కోడి వేపుడు రెస్టారెంట్ లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందజేశారు. మీకు అన్నివిధాల పార్టీ అండగా ఉంటుందని నాయకులు అందరూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని, తనకు ధైర్యాన్ని నింపి భరోసా కల్పించి మీయొక్క సైకిల్ యాత్ర పూర్తి చేసుకొని ఆయురారోగ్యాలతో సుఖంగా,సంతోషంగా యాత్ర పూర్తి చేసి మీ ఇంటికి చేరాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకుంటున్నమన్నారు. అక్కడి నుండి సంతోషంగా యాత్రను ప్రసాదు కొనసాగించారు.

## 12.75 కోట్లతో
## వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొణతాల శ్రీకారం

**అనకాపల్లి మార్చి 17 :(ప్రభాతవార్త)**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అనకాపల్లి 82,83,80 వ వార్డుల పరిధిలో సుమారు 12.75 కోట్ల తో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారధ్యంలో, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం జరిగింది. మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి. 82 వ వార్డ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, శిథిల వ్యవస్థలో ఉన్న సిసి డ్రైలు , కల్వర్టు నిర్మాణం, గాంధీనగరం సిరివెన్నెల శాస్త్రి విగ్రహం పార్కు వద్ద రీడింగ్ రూమ్ బిల్డింగు , ప్రస్తుత ప్రహరీ గోడకు పెయింటింగు గేట్లు నిర్మాణం, రామచంద్ర థియేటర్ నుంచి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు సిసి రోడ్డు సిసి డ్రైన్ నిర్మాణం, నర్సింగరావుపేట సాయిబాబా గుడి వద్ద నుంచి చవితిన వీధి వరకు రోడ్డు, కల్వర్టు నిర్మాణం, పాత బర్మా కాలనీ జీవి కోటేశ్వరరావు వీధిలో ఇరిగేషన్ కాలవపై ఆర్ సి సి కల్వర్టు పునర్నిర్మాణం, విస్తరణ, పల్లె వారి వీధి ఆర్సీసీ కాలువ నిర్మాణం ,83 వ వార్డ్ అన్నపూర్ణ బ్యాంక్ రోడ్డులో ఇరిగేషన్ కాలవపై ఆర్ సి సి కల్వర్టు పునర్నిర్మాణం, వేల్పుల వీధి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రైల్వే స్టేషన్ జంక్షన్ అభివృద్ధి రైలు ఇంజన్ నమూనా , వాటర్ ఫౌంటెన్, 80 వ వార్డ్ దాసరి గడ్డ రోడ్డు సి సి రోడ్డు నిర్మాణం , సాయి బృందావన్ కాలనీ సిసి రోడ్లు సిసి కలవలో బీటీ రోడ్లు నిర్మాణం కొరకు, కర్రి వారి వీధి నందు ఆర్ సి సి కాలువ, రాజుపాలెం నందు కళ్యాణ్ మండపం సిసి రోడ్లు స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం, గొర్లివానిపాలెం సిసి రోడ్లు సిసి డ్రైన్లు, ఆర్ సి సి కల్వర్టు కమ్యూనిటీ హాలు నిర్మాణం, వల్లూరు సిసి రోడ్, బీటీ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో 82,83,80వ వార్డ్ కార్పొరేటర్ లు మందపాటి సునీత జానకిరామరాజు, జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్, కొణతాల నీలిమ భాస్కర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, జీవీఎంసీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, 82,83,80 వార్డుల కూటమి ఇన్చార్జులు, మండల కూటమి నాయకులు, వార్డుల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నైతిక విలువలు దిగజార్చిన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు

**- అనకాపల్లిలో వైసిపి నేతలు నిరసన**

**అనకాపల్లి మార్చి 17 :(ప్రభాతవార్త)**



నైతిక విలువలు దిగజార్చి మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైసీపీ నేతలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ అంబేద్కర్ విగ్రహం నుండి నెహ్రూ చౌక్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బిఆర్ నాయుడు ను తక్షణమే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కంబాల జోగులు, మాజీ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జీవీఎంసీ వార్డుల ఇన్చార్జులు జాజుల రమేష్, కె ఎం నాయుడు పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకై అధికారులు సమన్వయంతో కృషిచేయాలి

**- కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశా నిర్దేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్నన్**

**అనకాపల్లి, మార్చి 17: (ప్రభాతవార్త)**





స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా నిర్ణయించిన పది సూత్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టి రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్నన్ అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్నన్ మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ఈనెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రితో జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై జరిగిన రివ్యూ సమావేశానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఈనెల 11, 12 తేదీలలో అమరావతి సచివాలయంలో రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ప్రతి కుటుంబానికి బేసిక్ ఫ్యామిలీ ఎమెనిటీస్ అందేలా చూడడంతో పాటు కమ్యూనిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు కనెక్టివిటీ పెంచడం, డ్రైనేజ్ నెట్‌వర్క్ మెరుగుపరచడం, స్ట్రీట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బంగారు కుటుంబం పథకం కింద ఫ్యామిలీ కార్డు ద్వారా కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. బాల్య వివాహాల నియంత్రణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మండల, వార్డు, గ్రామ స్థాయిలో ఎక్కడా మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లాను మరింత మెరుగు పర్చాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రైతు బజారు ఏర్పాటు చేయాలని ఎడి మార్కెటింగ్ ను కలెక్టర్ ఆదేశించారు. స్మార్ట్‌కిచెన్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలన్నారు. ముందుగా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో మన జిల్లా మూడవ స్థానంలో నిలిచిందని అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ని జిల్లా అధికారుల సంఘం తరపున మరియు రెవెన్యూ అధికారుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, సిపిఓ రామారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అప్పులు బాధ తాలలేక ఒక వ్యక్తి ఆత్మహత్య

**చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త**



అప్పులు బాధ తాలలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోడవరంలో జరిగింది. ఈ మేరకు సోమ వారం చోడవరం పోలీసులు అందించిన వివరాలు ప్రకారం చోడవరం గండికోలనీకి చెందిన గండి మహేశ్వరరావు (60) అనే వ్యక్తి బాత్రూంకి అని ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. అయితే సోమవారం ఉదయం సదరు గండి మహేశ్వరరావు చోడవరం పాత చెరువు నీటిలో చనిపోయి ఉండగా స్థానికులు చూసి, మృతుని భార్యకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. మృతుడు తనకు ఉన్న అప్పుల బాధలు భరించలేక నిన్న రాత్రి పాత చెరువులో దూకి చనిపోయినట్లుగా మృతుని భార్య గండి శైలజ ఇచ్చిన ఫిర్యాదు పై చోడవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. జోగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త**



చోడవరం లో శ్రీ నూకాంబికా కళ్యాణ మండపం లో దివంగత సేవ తపస్వి పునీత్ రాజ్ కుమార్ 51వ జయంతి సందర్భంగా సంఘ ప్రెసిడెంట్ గొలుకొండ గణేష్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛంద రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా చోడవరం విద్యుత్ ఏడిఈ వై సురేష్ కుమార్,కాళ్ల వెంకట రమణ మూర్తి, సింగంపల్లి రవికుమార్, హాజరు అయ్యారు. మొత్తం 71 యూనిట్స్ బ్లడ్ సేకరణ జరిగింది. ఇది ఐదోసారి నిర్వహించడం జరిగిందని సంఘ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తప్పెట్ల గణేష్ కుమార్, సాంబారి శ్రీను, పప్పు రాజు,అనిల్,యుగంధర్, దాసు, శ్రీను, పవన్, ప్రసాద్, సాయి, అధిక సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ

**(ఎస్.రాయవరం మార్చి 17 ప్రభాతవార్త)**



మండలంలోని ఎస్ రాయవరం, తిమ్మాపురం ధర్మ వరం, సర్వసిద్ధి, సైతారు పేట,వేమగిరి గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ప్రతీ రోజూ ఇంటింటికి వెళ్లి తడి మరియు పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని తడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. రోడ్ల పై చెత్త కుప్పలను వేయరాదని ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయితీ సిబ్బందికి సూచించారు . ప్రజల భాగస్వామ్యం ద్వారానే పరిసరాల పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. . ప్రతీ ఒక్కరూ దీనిపై బాధ్యతో వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేమగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముప్పిన బుల్లి దొర, పంచాయతీ కార్యదర్శిలు ప్రసాద్,శ్రీనివాసరావు, గిరిబాబు. వసంత,కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**చోడవరం, మార్చి 17, ప్రభాతవార్త:**



చోడవరం ద్వారకానగర్లో సుమారు కోటి రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు కాలువల నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే. కె ఎస్ ఎన్ రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకా నగర్ వాసులతో ఆయన మాట్లాడుతూ స్థానికులు ఎప్పటికప్పుడు రహదారులు కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని, కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అవసరమైతే ఇంకా నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు కాలనీవాసుల సమస్యగా మారిన ఇల్లు పట్టాలను త్వరలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ టి శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బాలి బోయిన దేవుళ్ళు, పార్థు, పనసారెడ్డి, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, మొల్లు రాజు, ఇంజనీర్ శాంతారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివాలయంలో అయ్యప్ప స్వామి వారి భక్తులు మాలధారణ దీక్షలు

**(ఎస్ రాయవరం మార్చి 17 ప్రభాతవార్త )**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో నూతనంగా అయ్యప్ప స్వామి ఆలయం ఏప్రిల్ 26 తేదీన ప్రారంభోత్సవంలో భాగంగా గ్రామంలో సుమారు వందమందికి పైగా అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం వరకు ఉంటాయన్నారు. వీరికి కాన్వెంట్ మాస్టారు ఇంటి వద్ద పీఠము ఏర్పాటు చేశామని. వడి,బిక్ష రోజుకొక భక్తుని ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు

**కసింకోట, మార్చి 17, ప్రభాతవార్త;**

కసింకోటలో ఎస్ఎస్ రిసార్ట్లో బారతీయ జనతా పార్టీ కశింకోట మండల కార్యకర్తల రెండు రోజుల ప్రశిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం నకు రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాదవ్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. నాయకులు అందరూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడానికి సంసిద్దులు కావాలని పిలుపునిచ్చారు, గత రెండు రోజులుగా సుమారు 120 మంది నాయకులకు పార్టీకి సంబంధించిన సిద్ధాంతం,పార్టీ చరిత్ర,సోషల్ మీడియా తదితర అంశాలపై వక్తలచే శిక్షణ ఇచ్చారు. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పి వి ఎన్ మాదవ్ తో పాటుగా జిల్లా పార్టీ అద్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , జిల్లా ప్రదాన కార్యదర్శిలు బొడ్డేడ నాగేశ్వరరావు, బి .రత్న భరత్, రాష్ట్ర కార్యవర్గసబ్యులు పొనగంటి అప్పారావు పాల్గొన్నారు.బిజెపి మండల అధ్యక్షులు, అప్పికొండ అప్పారావు అధ్యక్షత వహించారు గత రెండు రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమాలను జిల్లా అద్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పర్యవేక్షణ చేశారు.



## ద్వారకా నగరంలో సీసీ రోడ్ నిర్మాణం పనులు

**గొలుగొండ మార్చి 17 ప్రభాతవార్త**



పాతమల్లంపేట పంచాయతీ పరిధిలోని ధ్వరాకానగరం గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. రాష్ట్ర సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు సహకారంతో సిసి రోడ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గెద్దం నానాజీ, జోగుపేట మాజీ సర్పంచ్ సూర్ల బజ్జి, రాయపురెడ్డి జెమిలు, రాయపురెడ్డి రాము, సింగంపల్లి దేవుడు, నీలపు చంద్రరావు సూరల్ల నూకరాజు, విఆర్ పి విజయ మరియు గ్రామస్తులు సమక్షంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు గెద్దం ఆనంద్ మాట్లాడుతూ పాతమల్లంపేట పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి రహదారులు ఏర్పాటు చేయించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు గ్రామ ప్రజలందరూ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంతటి అభివృద్ధికి చేయూతని అందిస్తున్న స్పీకర్ కు రుణపడి ఉంటామని అన్నారు.

## జ్యోతి సరళ స్మారక నాటకోత్సవాలు ప్రారంభం

**అనకాపల్లి మార్చి 17 (ప్రభాతవార్త)**



జ్యోతి సరళ స్మారక కళాపరిషత్ నేతృత్వంలో వరుసగా మూడు రోజులు పాటు నిర్వహించనున్న నాటకోత్స వాలు ఇక్కడ వివి రమణ రైతు భారతిలో మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జ్యోతి ప్రజ్వలనతో ఈ ఉత్స వాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ నాటకోత్స వాలు నిర్వహిస్తున్న పి సి హెచ్ నాయుడును అభినందించారు. అలాగే సుదూర ప్రాంతాల నుండి వచ్చి కళ కోసం తపిస్తూ కళాభిమానులను అలరిస్తున్న నాటక రంగ కళాకారులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లో కువైట్ స్వామి , పిటి మాధవ్ , కర్రి దివాకర్, మాజీ కౌన్సిలర్ కేఎం నాయుడు, హేమా, శిలపరశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏపీయూడబ్ల్యూజే

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లను అనకాపల్లి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అక్రిడేషన్లు మంజూరు చేయడం పట్ల మర్యాద పూర్వకంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ఎల్బి స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ కిషోర్ లతోపాటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్రరావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష లు మల్ల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సర్వారం (అవ్వ )తో పాటు పలువురు నాయకులతో కలసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్పీ తుహిన్ సిన్హా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అక్రిడేషన్ జర్నలిస్టులకు సంబంధించిన వాహనాలు గుర్తింపుకు సంబంధించి క్యూర్ కోడ్ తో కూడిన అక్రిడేషన్ నెంబర్ నమోదు చేసి వాహన స్టిక్కర్లను అందజేసే ప్రక్రియ విషయమై మాట్లాడారు. అక్రిడేషన్ల విష యంలో వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేస్తున్న డి ఐ అండ్ పిఆర్ అధికారి రమణ, డివిజనల్ పిఆర్ఓ శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. వారితోపాటు ఐఎన్ పిఆర్ విభాగానికి చెందిన బాలాజీ ఉన్నారు.

## ముస్లిం సోదరులు విద్యలో రాణించాలి: ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి రూరల్ మార్చి 17 (ప్రభాతవార్త)**



ముస్లిం సోదరులు విద్యలో రాణిస్తే ఆర్థికంగా బలపడతారని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు రామకృష్ణ సూచించారు. ముస్లిముల పవిత్ర రంజాన్ మాసం శుభ సందర్భంగా అనకాపల్లి గవరపాలెం కర్రి వారి కళ్యాణ్ మండపంలో ప్రభుత్వం మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకల్లో భాగంగా ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాడుగుల నియోజవర్గ శాసనసభ్యులు బండారు సత్యానారాయణమూర్తి , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ముస్లిం సోదరులుకి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు అందరూ చదువులో రాణించాలని, తద్వారా ఆర్థికంగా బలపడతారని సూచించారు. అలాగే పిల్లలకి ఉర్దూ స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిపారు చేశామని తెలిపారు. ఎంపీ రాష్ట్ర నిధులతో జిల్లా హెడ్ క్వార్టర్ గా తార్కాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## గ్రామంలో మంచినీటి సరఫరా.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని వేంపాడు గ్రామంలో కుళాయిల ద్వారా మంచినీరు రాకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న గ్రామ టిడిపి నాయకులు ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించేందుకు ముందుకు వచ్చారు. గ్రామంలో గ్రామ దేవత పండగ ఉండడంతో మంచినీటికి ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఉప సర్పంచ్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజు తోపాటు పళ్ళ రాంబాబు, కుంచె మధు, కల్లేపల్లి వెంకటపతి రాజు, వరహాల రాజు, రవిరాజు, విజయ్ బాబు, శ్రీను రాజు, సూరిబాబు, కమ్మెళ్ళ శివరామకృష్ణంరాజు, బుజ్జి, నాగరాజు తదితరులు ఆధ్వర్యంలో మంచినీటిని ట్యాంకుల ద్వారా సరఫరా చేశారు.

## అక్రమ అరెస్టులు నిరసిస్తూ వైకాపా చేపట్టిన ఆందోళనలు

### - విద్యార్థి నాయకుడు "ఎలమంచిలి చందు".!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



వైకాపా నాయకులు అక్రమ అరెస్టులు నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ తోపాటు మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తిల వారి వారి నాయక త్వాలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం విద్యార్థి విభాగం కన్వీనర్ ఎలమంచిలి చందు తోపాటు పలువురు నియోజవర్గ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## టిడిపి విస్తృత ప్రచారం.!

**(అడ్డు రోడ్డు,ప్రభాతవార్త)**



కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు విషయమై ఇంటింటికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పాయక రావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు మంగళవారం నక్కపల్లి పట్టణంలోని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అడ్డూరి లోవ రాజు, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), దేవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, బద్రి ,నడిగట్ల నరేష్, వెంకటరమణ ,సతీష్, కొల్నాటి అప్పారావు ఉన్నారు.

## మాస్ కాపీయింగ్‌కు మాస్టర్ ప్లాన్

### -పేరిట వచ్చిన వార్తపూర్తిగా నిరాధారం మరియు అవాస్తవం

**పాడేరు,మార్చి17, ప్రభాతవార్త:**



పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నుండి ప్రారంభమైన పబ్లిక్ పరీక్షల లో భాగంగా మొదటి రోజు సోమవారం తెలుగు పరీక్ష జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ నందలి సెంటర్స్ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిసరాలలో మాస్ కాపీయింగ్ కు ఉపాధ్యాయులు సహకరించారంటూ పాఠశాలకు ఆనుకొని ఉన్న ఓ గిరిజనుడి ఇంట్లో మెట్ల మాటున ఉపాధ్యాయులు స్లిప్పులు తయారుచేసి ఇన్విజిలేటర్ల సహకారంతో విద్యార్థులు అందించారు అనే వార్త పూర్తిగా నిరాధారం మరియు అవాస్తవం అని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వార్తా క్లిప్లో ప్రస్తావించిన సెంటర్ నం. 45024: జిహెచ్ఎస్ దుంబ్రిగూడ మరియు సెంటర్ నం. 45025: జి టి డబ్ల్యుఎస్ బాలుర దుంబ్రిగూడ కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు), దుంబ్రిగూడ మండల తహశీల్దార్, మండల విద్యా శాఖాధికారి, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, దుంబ్రిగూడ, ఆయా సెంటర్లకు జిల్లా కలెక్టర్ చే నియమించబడిన స్పెషల్ ఆఫీసర్స్, ఇరు కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు మంగళవారం సందర్శించడం జరిగింది. అంతేకాకుండా, పోలీసు శాఖ సహాయంతో, ఆ వార్తా క్లిప్లో పేర్కొన్న నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించడం జరిగింది. వాస్తవాలను పరిశీలించగా,.. సంఘటన జరిగిన నిర్దిష్ట ప్రదేశం పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉంది. సంఘటన జరిగిన నిర్దిష్ట ప్రదేశం / ఇల్లు ఒక ప్రైవేటు వ్యక్తికి చెందిన నివాస గృహం, ఆ వార్తా క్లిప్ లో కనిపించిన వ్యక్తులను పోలీసులు ఉపాధ్యాయులుగా గుర్తించలేదు. అనగా, వారు ఉపాధ్యాయులు అనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదు.ఆ వార్తా క్లిప్లో ఉన్న మెటీరియల్ ను, మాస్ కాపీయింగ్కు ఉపయోగించే చీటీలుగా పోలీసు శాఖ గుర్తించలేదు. అనగా, అవి మాస్ కాపీయింగ్కు ఉపయోగించే చీటీలు అనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదు. కావున, పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల మనో సైర్థ్యాన్ని, పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న ఉపాధ్యాయుల ఆత్మ విశ్వాసాన్ని, నైతిక సైర్థ్యాన్ని దెబ్బతీయు విధంగా ప్రచురితమవుతున్న ఇటువంటి నిరాధారిత, అవా అవాస్తవ వార్తలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ పరీక్షల నిబంధనా నియమాలకు పూర్తి వ్యతిరేకం అని తెలియచేస్తూ, తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరోగ్య శాఖ మరియు ఆశ కార్యకర్తలకు ఓరియంటల్ శిక్షణ తరగతులు

**గూడెం కొత్తవీధి,మార్చి 17 (ప్రభాతవార్త)**





జిల్లా అధికారుల ఆదేశాలతో గూడెం కొత్త వీధి పీహెచ్సీ పరిధిలోని రింతాడ 1 2,దమనపల్లి, సచివాలయాలకు, ఎయిమ్స్ న్యూ డిల్లీ హెచ్ డబ్ల్యూ సి ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎం, ఎమ్.ఎల్.హెచ్ పి,గ్రామ ఆరోగ్య పారిశుధ్య,మరియు పోషకాహారం కోసం,శిక్షణ ఇచ్చి గ్రామంలో వున్నటువంటి విలేజ్ హెల్త్ క్లినిక్ లో అందిస్తున్నవంటి 12 రకాల వైద్య సేవలు,14 రకాల వైద్య పరీక్షలు,105 రకాల మందులు గురించి గ్రామాలలో ప్రజలకు అందించేందుకు ఆశ కార్యకర్తలకు వివరించి,గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. దీనితో పాటు గిరిజన ప్రాంతాల్లో టిబి వ్యాధి తీవ్రత,మందులు వినియోగం,ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సహకంపై ప్రజలకు తెలియజేయలన్నారు.నెలలో 2 సార్లు వి.హెచ్.ఎన్ డి నిర్వహించి గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు టీకాలు,వారికి అందిస్తున్న సేవలను చెప్పాలన్నారు. ఆసుపత్రిలో కాన్పు కోసం జె.ఎస్.వై పథకం,కాన్పు తరువాత అక్కడ నుండి ఇంటికి తీసుకు వెళ్ళటానికి, తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ సేవలపై అవగాహన కల్పించాలన్నారు. అందరికీ ఆరోగ్యం మన గ్రామ హెల్త్ క్లినిక్ ద్వారా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ సభ్యులు శ్రీనివాస్,రాజు,తేజ,జీ.కే వీధి పి హెచ్ సి,హెచ్ వి ఎర్రయమ్మ, ఎంఎల్ హెచ్పి నిర్మల,మధులత, లింగేశ్వరి,ఏఎన్ఎంలు యోగిత, పద్మ,మంగ లక్ష్మీ,పోలమ్మ,దేవి, ప్రవళిక,హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**అరకులోయ, మార్చి 17, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని సుంకరమెట్ట గ్రామం లో మంగళవారం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, మండలం సూపర్ జడ్పీటీసీ సభ్యులు కమ్మిడి అశోక్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర మధుసూదన్ రావు లు ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు 3 రోజుల పాటు జరగనున్నాయి. మొదటిరోజు పోటీలో 15 టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రేగం చాణక్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అరకు వ్యాలీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి ,వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు కొర్ర రామ్, చక్రి, ప్రకాష్, చిన్ని, భరత్, అజయ్, వినోద్, డొంబు, సంజీవ్, భారీ సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సంతకాలు లేకుండా వేతనాలు

### - ఉపాధి హామీ పనులపై ప్రజా వేదికలో వెల్లడైన అక్రమాలు

**గూడెం కొత్తవీధి,మార్చి 17 (ప్రభాతవార్త):**



మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి వేతనదారుల సంతకాలు లేకుండా బిల్లుల చెల్లింపు పై ఎన్ఆర్ఈజీఎస్ అల్లూరి జిల్లా పథక సంచాలకుడు విద్యాసాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీ.కే వీధి మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 16 పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.32 కోట్ల పనులను చేపట్టారు.ఈ నిధులతో ఎక్కడెక్కడ ఏ పనులు చేపట్టారు అనే అంశంపై గత 20 రోజులుగా సామాజిక తనిఖీల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేసింది.ఎస్ఆర్పి లు చిరంజీవి,అచ్యుత్ రావుల నేతృత్వంలో డిఆర్పీలు 16 పంచాయతీల్లో ఈ తనిఖీలను చేపట్టారు. అందులో వెల్లడైన అంశాలను గ్రామస్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసి నివేదికలు తయారు చేశారు.వాటిని మంగళవారం జీ.కే వీధి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావేదికలో వెల్లడించారు.అత్యధికంగా ఉపాధి కూలీలు పనులు చేసి సంతకాలు చేయకుండా వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడైంది. ముఖ్యంగా సంకట పంచాయతీలో చనిపోయిన ఇద్దరు వ్యక్తులకు నాలుగు నెలలు పెన్షన్ ఇచ్చినట్టుగా రికార్డ్లో నమోదయింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు డిడిఓ, డిజిటల్ అసిస్టెంట్ ప్రజావేదికకు హాజరు కాకపోవడంతో పెన్షన్ అక్రమాలు వారి నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీలో పనులు చేపట్టి సంతకాలు లేని అంశంపై సంబంధిత ఉపదామి సిబ్బందికి ఫైన్ వేశారు.ఈ తనిఖీల్లో ఎంత అక్రమాలు జరిగాయి అన్నది అధికారులు వెల్లడించలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి,వైస్ ఎంపీపీ ఆనందరావు,గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, ఎంపీడీవో రమణబాబు, గిరిజన సంక్షేమ శాఖ డి ఈ రఘునందన్ రావు,ఉపాధి హామీ పథకం ఏపీఓ రాంప్రసాద్,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు,బిజెపి మండల అధ్యక్షుడు కాకురి శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు, వీఆర్పీలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఐదేళ్లలో రూ. 264.76 కోట్లతో అభివృద్ధి సాధించాం

### మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రావణి వెల్లడి - ముగిసిన పాలకవర్గ పదవీకాలం



విజయనగరం, మార్చి 17, (ప్రభాతవార్త ప్రతినిధి

ఐదేళ్ల పాలకవర్గ పదవీకాలంలో విజయనగరం నగరంలో 264 కోట్ల 76 లక్షల 56 వేల రూపాయలతో సుమారు 2,000 అభివృద్ధి పనులు చేపట్టినట్లు నగర పాలక సంస్థ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి వెల్లడించారు. తమ ఐదేళ్ల పదవీకాలం మంగళవారంతో ముగుస్తుండడంతో స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మాట్లాడారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అయిన కోలగట్ల వీరభద్రస్వామి ఆశీస్సులతో విజయనగర కార్పొరేషన్‌లో అసంఖ్యాక పనులు చేపట్టి గతంలో ఎన్నడు లేని అభివృద్ధిని సాధించామని వారు వివరించారు. తమ హయాంలో ఊహించని అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. చెరువుల అభివృద్ధితోపాటు 11 మెగా రక్షిత్ నీటి పథకాలు ఏర్పాటు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు భవనాల నిర్మాణం, నాడు- నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. నగరంలోని అన్ని పార్కులను అందంగా ఆహ్లాదంగా తీర్చిదిద్దామని చెప్పారు. పెద్ద చెరువు, ఆచంట గార్డెన్స్, గంట స్తంభం ప్రాంతాలను అభివృద్ధి చేశామన్నారు. విజయనగర ప్రజలకు అవినీతి రహిత పాలన అందించామని సగర్వంగా చెబుతున్నామని అన్నారు. తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి పాలన అందించి మాట నిలబెట్టుకున్నామని విజయలక్ష్మి, శ్రావణి వివరించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన 48 కోట్ల రూపాయలు జనరల్ ఫండ్ నిలిచిపోయిందని, 17 కోట్ల రూపాయలు స్టాంపు డ్యూటీ విడుదల కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధులు కూడా విడుదల అయి ఉంటే మరింత అభివృద్ధిని సాధించేవారమని పేర్కొన్నారు. తమ పాలనా కాలంలో చేసిన తీర్మానాల అమలు బాధ్యత అధికారులపై ఉందని, వీటి అమలు కోసం తమ వంతు బాధ్యతగా ఒత్తిడి చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలన కాలంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు, జిల్లా పెద్దలు బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీరభద్ర స్వామి, మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ల సహకారం వల్ల జిల్లాకు 500 కోట్ల రూపాయలతో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు అయిందని ఇది తమ ప్రభుత్వ ఘనత అని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### ఘనంగా వీడ్కోలు సత్కారం

విజయనగరం నగరపాలక సంస్థ పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగుస్తుండడంతో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు చేతుల మీదుగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగరంలోని కార్పొరేటర్ లను దుస్సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. జ్ఞాపికగా ప్రతి ఒక్కరికి మొక్కలను అందజేశారు.

## చిన్నారి అశ్విని కంటి ఆపరేషన్‌కి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బేబీనాయన..

రామభద్రపురం, ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, మిర్తివలస గ్రామానికి చెందిన చిన్నారి అశ్వినికి పాఠశాలలో అనుకోని ఘటనలో కంటికి పెన్సిల్ గుచ్చుకుని ఒక కన్ను దెబ్బతినడం జరిగింది.. చిన్నారి కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా, గ్రామ పెద్దలు ఈ విషయాన్ని గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) దృష్టికి తీసుకు వెళ్లారు.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన చిన్నారి అశ్విని కంటి ఆపరేషన్ కోసం కొంత ఆర్థిక సహాయాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు, కోట శ్రీరామ్, మజ్జి లక్ష్మ నాయుడు ద్వారా అందించడం జరిగింది.

## ఏపీ బార్ అసోసియేషన్ సభ్యునిగా బెల్లాన ఎన్నిక

### బెల్లాన ను సత్కరించిన పూర్వ ఫేకర్ జి ఎం కమలాకర్



గరివిడి మార్చి, 17 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ సభ్యులు గా సీనియర్ న్యాయవాది బెల్లాన రవి ఎన్నికయ్యారు. గత నెల 13 న జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన 11 వ సభ్యునిగా ఎన్నికయ్యారు. 25 మంది సభ్యులు ఉండగా వారిలో11 వ సభ్యునిగా ఎన్నికవడం పట్ల పూర్వ ఫేకర్ జనరల్ మేనేజర్, పూర్వ శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకర రావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. పుష్ప గుచ్ఛం అందించి దుస్సాలువ తో బెల్లానను సత్కరించారు. చీపురుపల్లి ప్రాంతం నుండి ఏ పి బార్ అసోసియేషన్ కి రవి ఎంపికవడం ఈ ప్రాంతానికి గొప్ప గుర్తింపు, ఖ్యాతి అని కమలాకర్ అన్నారు. అంకితభావం,నిజాయితీ, న్యాయ వృత్తి పట్ల నిబద్ధత రవి విజయానికి దోహది కారిగా నిలిచాయని కమలాకర్ పేర్కొన్నారు. న్యాయ రంగానికి విశిష్ట సేవలు అందించే దిశగా పురోగమించాలని, చీపురుపల్లి ప్రాంతానికి వన్నె తేవాలని కమలాకర్ ఆకాంక్షించారు. రవి తండ్రి బెల్లాన సింహాచలం, సోదరుడు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ లా రవి న్యాయ వ్యవస్థ కీర్తి నిలిపే వ్యక్తిగా నిలవడం ముదావహం అని ఆయన స్పష్టం చేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేది వైయస్సార్సీపి

బొబ్బిలి మార్చి 16 ప్రభావతవార్త



బొబ్బిలి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేది మేమే అని మాజీ చైర్మన్ చావు వెంకట మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నేటితో పదవీ కాలం మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు ముగియనున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి నియోజక వర్గ అధ్యక్షులు ఎస్ వెంకట చినప్పలనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి చివరి కాలనీ అభివృద్ధి చేసింది మేమే అని అన్నారు. శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు వేసి విడిచి పెట్టేలేదని పని పూర్తిచేసి విడిచిపెట్టమని అన్నారు. మా కౌన్సిలర్ చైర్మన్ లకు పదవీకాలం ముగియడంతో వారిని సన్మానించడం నా బాధ్యతగా తీసుకున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని బలేపర్తించడానికి పదవులు లేకపోయినా మీరు ముందుకు రావాలని వచ్చి ప్రజలను కలవాలని అన్నారు. అప్పుడే నాయకుడుకుగుర్తింపు లభిస్తుందని అన్నారు. నా హయాంలో బొబ్బిలి పట్టణ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షకులా...భక్షకులా?

### ఏళ్ల తరబడి ఒకే ఆఫీసులో -ఉదయం మున్సిపల్ విధులు రాత్రి అక్రమ గ్రావిల్ తవ్వకాలు -ఏళ్ల తరబడి ఉన్న వారిని కదిపేవారు లేరు



బొబ్బిలి మార్చి 16 ప్రభాతవార్త

బొబ్బిలి మున్సిపాలిటీలో 15 నెలల పైగా పర్యావరణ ఇంజనీరుగా పనిచేస్తున్న వ్యక్తి పర్యావరణాన్ని కాపాడవలసిన వ్యక్తి అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసి పర్యావరణానికి తిలోదకాలు చేస్తున్నాడని ఆరోపణలు కో కొల్లలుగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో ఇన్ని సంవత్సరాలు ఒకే దగ్గర ఉన్న ఆయన్ను ట్రాన్ఫర్ చేసే వ్యక్తి లేకపోవడం విశేషం. ఆయన చుట్టూ ఒక అక్రమ గ్రావిల్ తవ్వకాలని ప్రోజెక్టే ఏర్పాటు చేసుకున్నాడు రాత్రంతా మేల్కొని తన తారాస్ వాహనాల్లో తరలిస్తుంటాడు. గత కొన్నాలుగా జరుగుతున్న ఏ మున్సిపల్ అధికారి కూడా ఆయనపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడలేదు. ఈయనకు బొబ్బిలి రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయి అండదండలు ఉండడంతో యదేచ్చగా అక్రమ గ్రావెల్ వ్యాపారం దినదిన ప్రవర్తమానం చెందుతుంది.. దీనికి రెవెన్యూ సిబ్బంది ఎక్కడకక్కడే కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేసి అక్రమాలకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది విలేకరుల చొరవతో గ్రావిల్ రాత్రి వేళల్లో తవ్వుతున్నారని సమాచారంతో రిపోర్టర్ లు వెళ్లి రెవెన్యూ శాఖకు తెలియజేస్తే గాని ఆ విషయం తెలియదన్నట్టు అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తుతున్నట్టు ఉండడమే తప్ప వారిపై చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు. ఎవడు ఏం చేస్తాడు అన్న ధీమాతో యదేచ్చగా గ్రావిల్ తవ్వకాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు రెవెన్యూ అధికారులు వత్తాస్ పలుకుతున్నారు తప్ప చర్యల్లో ఏమాత్రం చొరవలేదని తెలుస్తుంది. గత రాత్రి తారాస్ బండి విలేకరులు చూసి అప్పచెప్పితే గాని రెవెన్యూ సిబ్బందికి తెలియదని అనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో తారాస్ వాహనాన్ని తాసిల్దార్ కార్యాలయం నికి తీసుకొచ్చారు. తాసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా మైన్స్ ఏడికి ఫిర్యాదు చేసి వారు వేసిన ఫైన్ చెల్లింప చేస్తామని వివరణ ఇచ్చారు. మాకు ఈయన అక్రమ గ్రావిల్ తెలీదని దాటవేశారు.

## రామభద్రపురం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

రామభద్రపురం, ప్రభాతవార్త




ఈనెల 16 నుండి 25 వరకు నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమంను రామభద్రపురం మండలం రామభద్రపురం గ్రామంలో నిర్వహించడం జరిగినది. ముందుగా మండల వ్యవసాయ అధికారి అమరా శివ, ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకి తెలియజేయడం జరిగింది. బొబ్బిలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసూదనరావ రాబోవు ఖరీఫ్‌లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువులు వినియోగం, వాతావరణ పరిస్థితులు గురించి రైతులకు తెలియజేసారు. ఉప సర్పంచ్ మరియు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ నీటి సంరక్షణ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, డ్రోన్ వినియోగం గురించి రైతులకి అవగాహన కల్పించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఉపయోగించుకొని అధిక ఆదాయ మరియు మార్కెట్ డిమాండ్ పంటలు సాగు చేయమని తెలిపారు.రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎన్ జ్యోత్స్నా, జి వరలక్ష్మి, కొయ్యన శ్రీను ,రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ వారోత్సవం కార్యక్రమం




మెరకముడిదాం మార్చి 17, ప్రభాతవార్త

మండలము లో ఈ కార్యక్రమం భాగంగా బాడంగి టి బి యూనిట్ పర్యవేక్షకులు బి. రమేష్ , సి హెచ్ ఓ రామారావు, డా.కే.అజిత్ బాబు ఆధ్వర్యం లో మెరకముడిదాం కే జి బి వి స్కూల్ నందు పిల్లల కు క్షయ వ్యాధి లక్షణాలు , రాకుండా ముందు జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు రెండు వారాల పాటు దగ్గు తో ఉన్న వారికి పి హెచ్ సి నందు కళ్ళెపరీక్ష నిర్వహించి, పాజిటివ్ ఉన్న వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు, టి బి పేషంట్ ఫుడ్ బాస్కెట్, ప్రతి నెలా వారి అకౌంట్ లో రూ. 1000/- లు వేయబడునని తెలియజేశారు. అలాగే పి హెచ్ సి నందు సిబ్బంది కి, మెరక ముడిదాం బస్ స్టాప్ నందు క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము వరల్డ్ టి .బి. డే (24.3.2026) ది వరకు "వారోత్సవాలు "ప్రతి గ్రామంలో టి బి వ్యాధి పై అవగాహన కార్య క్రమాలు నిర్వహించ బడునని , ఈకార్యక్రమంలో మీన్రాం,ూచీవీ లు,ఆశా కార్య కర్తలు చే నిర్వహించ బడునని తెలియజేశారు.

## మద్యాహ్న భోజన పథకం అమలు తీరుని పరిశీలించిన ఎమ్మెల్యే కిమిడి

గరివిడి మార్చి,17 ప్రభాత వార్త

మండలం లోని ఎం.దుగ్గివలస ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు పరిశీలించారు. విద్యార్థులు తో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు ఆయన స్వయంగా వడ్డించి ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. భోజన నిర్వాహకులు తో మాట్లాడారు. విద్యావ్యవస్థ లో విద్యాశాఖామంత్రి నారా లోకేష్ సమూల మార్పులు చేస్తూ మెరుగైన విద్య విద్యార్థుల కు అందిస్తున్నారన్నారు. కూటమి సర్కారు అధికారం లోకి వచ్చేక విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. తొలుత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనానికి ఆయన శ్రీకారం చుట్టారు.ఎం.దుగ్గివలస పాఠశాల లో మిడ్ డే మీల్స్ కార్యక్రమం నిర్వహణ పట్ల ఎమ్మెల్యే కిమిడి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.బాల సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు, మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, మాజీ ఎంపిపి పైల బలరాం,చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, సి ఐ శంకర రావు, ఎస్ ఐ బి.లోకేశ్వర రావు, మండల టిడిపి నాయకులు ఎస్. సురేష్, బోర రమణ మూర్తి, గొట్టిముక్కల సత్తిరాజు, దిండి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బాడ్మింటన్‌లో భారత్‌కు స్వర్ణం..సత్తా చాటిన డీవీఎల్ స్కూల్ విద్యార్థిని..



శృంగవరపుకోట,మార్చి17,ప్రభాతవార్త..

థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ (భారత్-థాయిలాండ్) టెస్టు సీరీస్‌లో భారత్ స్వర్ణ పతకం గెలుచుకుంది.ఈనెల 11నుంచి15వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించారు. ఇక భారత్ స్వర్ణ పతకం గెలుచుకోవడంలో ఎస్.కోట మండలంలోని భవానీ నగర్ లో నున్న డాక్టర్ వరలక్ష్మీ వ్యాయామ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వినగంటి నాగ మాధవి భారత్ కు ప్రాతినిధ్యం వహించి ముఖ్య పాత్ర పోషించింది.స్వర్ణ పతాకాన్ని సాధించింది.భారత దేశానికి,కళాశాలకు అపూర్వమైన గౌరవం తీసుకొచ్చిన నాగ మాధవికు వరలక్ష్మీ కళాశాల యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మీ, రాజేంద్రప్రసాద్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.భార్గవ రామ్ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాక్షించారు.

## రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కొమరాడ మార్చి 17 ప్రభాతవార్త



రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం "రైతన్నా మీకోసం" వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మండల పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు అన్నారు. మంగళవారం శిఖవరం కురిసేలా గ్రామాలలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, వ్యవసాయదారులను కలిసి కూటమి ప్రభుత్వం అన్నదాతల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు నూతన సాగు విధానాలను అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలును కలిపి మొత్తం రూ.20 వేలును మూడు విడతలుగా రైతులకు అందించామని చెప్పారు. ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ మూడవ విడత ప్రయోజనాలను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కమీషనర్ సార్ రూల్స్ పెడతారు కానీ పట్టించుకోరు ..!

### పాలకవర్గం వీడ్కోలు సభలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్



సాలూరు మార్చి 17 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం గడువు ముగియడింతో మంగళవారం ఆత్మీయ వీడ్కోల సభ కమీషనర్ టిటి రత్నకుమార్ ఆధ్వర్యంలో మేనేజర్ శివప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగించడం విమర్శలకు తావిస్తుంది. ఎందుకంటే గతేడాది నవంబర్ నెల్లో మున్సిపాల్టీని ప్లాస్టిక్ రహితంగా పుర కమీషనర్ ప్రకటించారు.అలాగే పట్టణాన్ని ప్లాస్టిక్ ఫ్రీగా చేస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్ ఆల్ఇండియా లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థల సంయుక్తంగా ప్రోగ్రాం కూడా నిర్వహించారు.అంతేకాకుండా నేటి నుండి ఆఫీసులో ఎటువంటి ప్లాస్టిక్ వినియోగించ కూడదని అందరూ గాజు లేక ఐరన్ వాటర్ బాటిల్ వినియోగించాలని అలాగే టౌన్ ని ప్లాస్టిక్ రహితం చేస్తానని సార్ రూల్స్ పెట్టారు.కానీ పాలకవర్గం వీడ్కోల సభలో ఆ రూల్స్ ని బ్రేక్ చేస్తూ తుంగలో తొక్కారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ప్లాస్టిక్ నిషేధం అమలు కాగితాలకు ఇంకా ప్రోగ్రామ్స్ కు పరిమితం చేయకుండా ఇది మామూలే అని లైట్ గా తీసుకొన్నట్లు అధికారులు వ్యవహరించకుండా సీరియస్ గా తీసుకోవాలని సర్వత్ర అభిప్రాయం వ్యక్తమౌతుంది.

## వ్యవసాయం నిలవాలి... రైతన్న గెలవాలి ..ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, మార్చ్17, ప్రభాతవార్త:



రాష్ట్రాన్ని సాగుకు అనుకూల పరిస్థితులు కల్పించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, వ్యవసాయం నిలవాలి రైతన్న గెలవాలి అన్నదే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పట్టణంలోని జగన్నాథపురం లో పర్యటించిన ఎమ్మెల్యే రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు సంక్షేమ పథకాలతో పాటు, వ్యవసాయాన్ని మెరుగుపరుచుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20వేల రూపాయలు మూడు విడతలుగా జమ చేయడం జరిగిందని, అలాగే సాగునీటి పథకాలను మెరుగుపరుస్తూ నదుల అనుసంధానం ప్రక్రియ ద్వారా వ్యవసాయదారులకు నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపరచడమే కాకుండా విస్తృతంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుకు కృషి జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పగలే విద్యుత్ కాంతులు -పట్టించుకోని అధికారులు

వేపాడ, మార్చి 17, ప్రభాతవార్త



వేపాడ మండలం నీలకంఠరాజపురం సచివాలయం పరిధిలోని పలు గ్రామాల్లో పగలే వీధిలైట్లు నెలల తరబడి వెలుగుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టిం చుకోకుండా వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ సచివాల యం స్థాయిలో విద్యుత్ సిబ్బంది ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై ఈ ప్రాంతీయులు మండిపడుతున్నారు. నీలకంఠరాజపురం గ్రామంలోని నచ్చిరెడ్డి వారి కల్లాలు, వంటాకు వానిపాలెం, భర్తవానిపాలెం , చినగుడిపాల గ్రామంలో పలుచోట్ల వీధిలైట్లు పట్ట పగలే వెలుగుతున్నాయి. ముఖ్యంగా సోంపురం- అనంద పురం ఆర్ అండ్ బి రహదారి పక్కనే పగలే వీధిలైట్లు వెలుగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నా ఈ రహదారి మీదుగా ప్రయాణిస్తున్న మండల స్థాయి అధికారులు ,విద్యుత్ సిబ్బంది కనీసం పట్టించుకోకపోవడం విచా రకరం. విద్యుత్తు పొదుపు చేయాలంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది రూపాయలు సబ్సిడీలు భరిస్తూ సోలార్ పవర్ వేసుకోమని ప్రోత్సహిస్తున్న తరుణంలో పట్టపగలే వీధిలైట్లు వెలగడం వలన విద్యుత్ దుర్విని యోగం జరుగుతుంది. రాత్రి పగలు అన్న తేడా లేకుండా వీధిలైట్లు వెలగడం వలన లైట్లు పాడైపోతున్నాయని తద్వారా పంచాయతీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వీధిలైట్లు పగటిపూట వెలగకుండా చూడాలని సచివాలయం ప్రజలు,కోరుతున్నారు.

## నిబంధనల ప్రకారమే క్వారీ నిర్వహణ జరగాలి..జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

పార్వతీపురం, మార్చి17, ప్రభాతవార్త:




మండలంలోని నిడగల్లు గ్రామ పరిధిలో రెండు ప్రతిపాదిత క్వారీల నిర్వహణపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను ఆయన స్వయంగా స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్వారీ నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు నిర్వాహకులను ఆదేశించారు. క్వారీ వల్ల చుట్టుపక్కల పొలాలకు ఎటువంటి నష్టం కలగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. గ్రామస్థులు లేవనెత్తిన అంశాలను రికార్డు చేశామని, వాటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి మరియు పర్యావరణ కమిటీకి పంపిస్తామని జె.సి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి : ఎంపీడీవో సూర్యనారాయణ



వేపాడ,మార్చి17,ప్రభాతవార్త

గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే రాష్ట్రము సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల అమలు చేస్తుందని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దేశించిన 9 ప్రధాన థీమ్‌లపైఅవగాహనకల్పించారు. బాలహిత పంచాయితీ, పరిశుభ్రత, పచ్చదనంతో ఉన్న గ్రామం,సాంకేతిక సుపరిపాలన, ఆరోగ్యకరమైన గ్రామం, పేదరికంలేని మెరుగైనజీవనోపాధులు ,స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు,సామాజిక భద్రత ,నీటి సమృద్ధి కలిగిన గ్రామాలు అభివృద్ధికి నాందిగా నిలుస్తాయని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో మహేష్ , డిప్యూటీ ఎంపీడీవో (సచివాలయం) శైలజ , పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధికి పాడి పశువులు పంపిణీ

### ఎంతో దోహదపడుతుంది..గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

పాచిపెంట మార్చి 17 ప్రభాతవార్త

గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మెగాపాడి పశువులు పంపిణీ ఎంతో దోహదపడుతుం దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలో కర్రి వలస పంచాయతీ, అమ్మ వలస గిరిజన గ్రామంలో మంగళవారం రైతన్న నీకోసం అనే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన అభివృద్ధికి ఐటిడిఏ,లకు కోట్లు రూపాయలు నిధులు కేటాయించి ట్రై కార్ ద్వారా 75 శాతం సబ్సిడీపై రుణాలను గిరిజనులకు మెగాపాడి పశువులు పంపిణీ చేసి గిరిజన మహిళలు అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర గిరిజన శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కొనియాడారు. అలాగే పార్వతీపురం ఐటిడిఏ మరియు సీతంపేట ఐటిడిఏ పరిధిలో 451 యూనిట్లు (902 పశువులు) పంపిణీ - రూ.5.86 కోట్ల వ్యయంతో గిరిజనులకు రుణాలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.ఒక్క యూనిట్ ధర రూ.65,000 - 75% సబ్సిడీ ప్రభుత్వం, 25% లబ్ధిదారుడి వాటా,పశువుల కొనుగోలు ధర రూ.58-60 వేల మధ్య, ఇన్సూరెన్స్ ఐ రవాణా సదుపాయం, మక్కువ 127, పాచిపెంట 109, సాలూరు 68 యూనిట్లు మంజూరు చేసామని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన కుటుంబాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అమేన్నారు. ఐటిడిఏ ట్రైకర్ ద్వారా మంజూరైన మెగా పాడి పశువులు పంపిణీ కార్యక్రమం గిరిజన మహిళకు ఆర్థికంగా వారి అభివృద్ధి మెరుగుపరిచేందుకు వారి జీవితాల్లో వెలుగు నింపేందుకుఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఏ దృక్పథంతో గిరిజనులకు ఐటిడిఏ ద్వారా కైక రుణాలు మంజూరు చేసి పాడి పశువులు 75% సబ్సిడీ రైతుపై అందజేశారని వాటి సద్వినియోగం పంచుకోవలసిన బాధ్యత ఆ గిరిజన లబ్ధిదారులుపై ఉందని ఆయన అన్నారు. అవసరాలు ఆపదలు వచ్చాయని కారు చౌకుగా ఆడి పశువులను అమ్మ రాదని గిరిజన మహిళలకు హితవు పలికారు. అదేవిధంగా ఐ టి డి ఎ పాడి పశువులకు రుణాల మంజూరు చేసిన గిరిజన లబ్ధిదారులను, పర్యవేక్షించాలని ఐటిడిఏ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పాచిపెంట మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చిట్టి మండల టిడిపి అధ్యక్షులు ఏ పరమేశ్వరరావు, మక్కువ టిడిపి అధ్యక్షులు జి వేణుగోపాలరావు, పాచిపెంట మండలం టిడిపి నాయకులు మరియు కర్రివలస పంచాయతీ మాజీ సర్పంచులు పలువురు డి ఆర్ డి ఎ, పిడి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అధికారులు ఐటిడిఏ ఏపీవో మరియు వెలుగు డిపిఎం పలువురు పాల్గొన్నారు.

## పేదరికంలేని కుటుంబాలకు మెరుగైన జీవనోపాధి కల్పించాలి

దత్తిరాజేరు మార్చి 17 ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర విజన్ 20 47 లక్ష్యం నాటికి పేదరికం లేని దిశగా పది సూత్రాలును కార్యాచరణ అమలపరచాలని ఎంపీడీవో కిషోర్ కుమార్ అన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ రూమ్ లో ఎంపీటీసీలకు వార్డు మెంబర్లకు ఈవోపీఆర్డి మనోరమ అధ్యక్షతనశిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు కార్యక్రమానికి ఎంపీడీవో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రాథమిక వసతులు అందరిమే కాకుండా మౌలకు సదుపాయాల కల్పనకు రాజీ పడకూడదు అన్నారు బంగారు కుటుంబం పథకం కింద ఫ్యామిలీ కార్డు ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు నేరుగా అందేలా చూడాలన్నారు సి ఎస్ ఆర్ దాతలు ఆన్లైన్ క్రౌడ్ సోర్సింగ్ ద్వారా నిధులు సమ్మేకరించి ప్రజలకు అదనపు లబ్ధి చేకూర్చాలని దిశా నిర్దేశం చేశారు వ్యవసాయం రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగాన్ని పెంచి రైతులకు మేలు చేయాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని అన్నారు పౌర సేవలు మరింత చేరువ చేసేందుకు వాట్సప్ గవర్నర్ ద్వారా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు వేసవిలో తాగునీటి ఎద్దులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య ఆంధ్ర లో భాగంగా ప్రతినెల ప్రతి ప్రజా వేదిక ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు వలసలు నివారణ అరికట్టించాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని పేదరికం లేని కుటుంబం మెరుగైన జీవన లభిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ డిప్యూటీ ఎంపీడీవో రవిసీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఎంపిటిసి మంత్రి అప్పలనాయుడు ట్రైనింగ్ శిక్షకుడి మహేష్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



నెల్లిమర్ల, మార్చి 17, ప్రభాతవార్త

జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తున్నదని ఆ పార్టీ నాయకుడు, పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం. ఎం. నాయుడు అన్నారు. సభ్యత నమోదు ముగింపు సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలను, కార్యాచరణ ప్రణాళికలను ప్రజలు అమితంగా ఇష్టపడుతున్నారని అన్నారు. జనసేన పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యే లోకం నాగమాదవి ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గం విశేష అభివృద్ధిని సాధిస్తున్నదని అన్నారు. ఎమ్మెల్యే నాగ మాధవి సూచనల మేరకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నామని, మున్ముందు ఇటు నియోజకవర్గంలోనూ అటు రాష్ట్రంలోనూ జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొక్కజొన్నకు గిట్టుబాటు ధరలేక రైతులు ఆవేదన

### ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆక్రందన

సాలూరు మార్చి 17 ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గం రైతులు మొక్కజొన్న పంట అధిక మొత్తం లో వేయడంతో గిట్టుబాటు ధర లేక ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో 1,650 నుండి1,750 వరకు మొక్కజొన్న కొనుగోలు చేయడంతో రైతులు చాలా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.అలాగే గత రెండేళ్లలో క్వింటాకు 2,200 నుండి 2,400 వరకు ఉన్నటువంటి మొక్కజొన్న ధర ఇప్పుడు తగ్గడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో రాదోనని ఆందోళన చెందుతున్నారు.అకాల వర్షాలు,గాలులు కారణంగా మొక్కజొన్న నేలకి ఒరిగిపోవడంతో గిట్టుబాటు ధర లేక రైతులు మరింత అప్పులు ఊబిలోకి కూరుకుపోయే పరిస్థితి నెల్కొంది.అందువలన దయచేసి వ్యవసాయ అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అలాగే గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు

